ప్రజాశక్తి

బుధవారం 5 ఏప్రిల్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వైభవంగా బాపట్ల ఆవిర్భావ దినోత్సవం

ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు

వేడుకల్లో పాల్గొన్న ఎస్‌పి, కలెక్టర్, ఎమ్మెల్యే కోన

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా తొలి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం జిల్లా కేంద్ర మైన బాపట్లలో మంగళవారం అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి ఆధ్వర్యంలో నిర్వహిం చిన పలు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కొమ్ము కోయ నత్యం, గుస్సాడీ నృత్యం, ఒగ్గుడోలు తప్పెటగుళ్ళు, కోలాటం ప్రదర్శన, బందావనం భజన, రాజన్న డోలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల ఎంపీ నందిగం సురేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ వకుల్ జిందాల్, సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, చెంచుగరటయ్య, మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, బుడా చైర్మన్ దేవి నేని మల్లికార్జునరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సంబరాలు సరే..అభివృద్ధి ఏదీ.?

- జిల్లాకేంద్రంలోనూ కనీస వసతులు లేని పరిస్థితి
- సరైన వైద్య సదుపాయాలు కూడా లేని వైనం
- జిల్లా ఏర్పడినా ఉపయోగం లేదంటున్న ప్రజలు
- బాపట్ల జిల్లా ఏడాది సంబరాలపై అసంతృప్తి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా ఏర్పడి ఏడాది కాలం పూర్తయింది. పరిపాలనా సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవల కోసం.. అంటూ రాష్ట ప్రభుత్వం ఏడాది క్రితం జిల్లాల విభజన చేపట్టింది. ప్రకాశం జిల్లా నుంచి అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాలు. గుంటూరు జిల్లా నుంచి వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజకవర్గాలను చేర్చి బాపట్ల జిల్లాగా చేశారు. బాపట్లలో అందుబాటులో ఉన్న మానవ వనరుల కేంద్ర భవనాలలో జిల్లా కార్యాలయాలను ఏర్పాటు చేశారు. పలు శాఖల కార్యాలయాల ఏర్పాటుకు గదులు అయితే ఇచ్చారు గానీ ఫర్నీచర్ ఇచ్చిన పరిస్థితి లేదు. జిల్లా అధికారులు ఎవరికివారే అగచాట్లు పడి కుర్చీలు, బల్లలు ఏర్పాటుచేసుకున్నారు. జిల్లా ఏర్పాటయిన దాదాపు నాలుగు నెలల వరకు పరిపాలన అరకొరగా సాగింది. సాంకేతిక కారణాలతో కొంత, వివిధ శాఖల ఫైల్స్ అందుబాటులోకి రాక ప్రజలు, ఉద్యోగులు తమ పాత జిల్లా కేంద్రాల చుట్టూ తిరుగుతూ వచ్చారు. జిల్లా అయితే ఏర్పాటు చేశారు గానీ కార్యాలయాల నిర్వహణకు కావలసిన నిధుల మంజూరు జరగలేదు. దీంతో జిల్లా అధికారులు ఇబ్బందులు పడుతూ వచ్చారు. మండల, డివిజన్ స్థాయి కార్యాలయాల్లో ఇరుకు గదుల్లో జిల్లా కార్యాలయాలు హడావుడిగా ఏర్పాటుచేశారు. ఎస్‌టి వెల్ఫేర్ లాంటి జిల్లా కార్యాలయాలయితే పాడుబడిన వసతిగృహాల గదులలోనే ఉన్నాయి. ఎస్‌సి, బిసి, మైనారిటీ, విభిన్న ప్రతిభావంతులు, ఉపాధి కల్పన కార్యాలయాలు ఏవీ జిల్లా కేంద్రంలో అందుబాటులోకి రాలేదు. జిల్లా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, జిల్లా విద్యాశాఖ కార్యాలయాలు ప్రైవేటు కళాశాలకు చెందిన గదుల్లో నిర్వహిస్తున్నారు. ఉద్యానవన శాఖ, అటవీశాఖ, జిల్లా రవాణా శాఖ, భూగర్భ జలవనరుల శాఖ కార్యాలయాలు ప్రైవేటు భవనాల్లో ఏర్పాటుచేశారు. అధికారులు, ఉద్యోగ సిబ్బంది అందరూ కొత్త జిల్లా కేంద్రంలో నేటికీ అగచాట్లు ▶ 2లో

'దగ్గుబాటి' ఇంట విషాదం

హీరో వెంకటేష్ బాబాయి మోహన్‌బాబు కన్నుమూత

మోహన్‌బాబు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కరణం బలరాం, వెంకటేష్, ఇన్‌సెట్లో దగ్గుబాటి మోహన్‌బాబు (ఫైల్)

ప్రజాశక్తి-కారంచేడు

సినీ హీరో దగ్గుబాటి వెంక టేశ్ ఇంట విషాదం నెలకొంది. వెంకటేశ్, సురేశ్ బాబుల బాబా య్, ప్రముఖ నిర్మాత దగ్గుబాటి రామానాయుడు సోదరుడు దగ్గుబాటి మోహన్‌బాబు(73) కన్ను మూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమ స్యలతో బాధపడుతున్న ఆయన.. మంగళ వారం బాపట్ల జిల్లా కారంచేడులోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుకున్న సురేశ్ బాబు.. కొడుకు అభిరాంతో కలిసి కారంచేడు వెళ్లి బాబాయ్ మృతదేహానికి నివాళులర్పించారు. హీరో వెంకటేశ్ షూటింగ్ నిమిత్తం ముంబై వెళ్లడంతో కారంచేడు రాలేకపోయినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం హీరో వెంకటేశ్ కారంచేడు వచ్చే అవకాశం ఉన్నట్లు ▶ 2లో

కలెక్టర్‌ను ఆశీర్వదిస్తున్న తల్లిదండ్రులు

కలెక్టర్‌కి అధికారుల శుభాకాంక్షలు

ఆశీర్వదించిన తల్లిదండ్రులు

▲ 8లో

నిబ్బరంగా వైసిపి ఎమ్మెల్యేలు

- సిఎం మాటలతో టిక్కెట్లపై అందరిలోనూ ధీమా
- 'గడపగడపకూ' పూర్తయ్యాకే తుది నిర్ణయం!



ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సిఎం వైఎస్.జగన్ ఎమ్మెల్యేలు, పార్టీ నేతలతో జరిపిన సమీక్ష అనంతరం ఆ పార్టీ ఎమ్మెల్యేలు కొంత ఉత్సాహంగానే ఉన్నారు. ఉత్కంఠతో అందరూ లోపలికి వెళ్లినా అక్కడ జరిగిన సమీక్ష అనంతరం అందరూ కొంతకాలం ఊపిరి పీల్చుకోవచ్చనే భావనలో ఉన్నారు. ఎందుకంటే వాడివేడిగా సాగాల్సిన సమీక్ష సాదాసీదాగా సాగింది. ఇక సిఎం జగన్ ప్రసంగం అనంతరం ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిల్లో ఎటువంటి ఆందోళన లేదు. అంతా నిబ్బరంగా ఉన్నారు.

సిఎం మాటలతో టిక్కెట్లపైనా అందరి లోనూ ధీమా కనిపిస్తోంది. ఎవరినీ వదులు కోమని చెప్పడంతో సిట్టింగులకు ఆశ పెరి గింది. తిరిగి తమకే టిక్కెట్టు దక్కుతుందనే ఆశాభావం మరింత పెరిగింది. గడపగడపకూ ప్రభుత్వ కార్యక్రమాన్ని ఆగస్టు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ తర్వాతే పోటీ చేసే దెవరనే దానిపై స్పష్టత వస్తుందని భావిస్తు న్నారు. కొందరు ఆశావహుల్లో మాత్రం కొంత నిరుత్సాహం కనిపిస్తోంది. నిన్న జరిగిన సమీక్షలో టిక్కెట్లపై ఓ స్పష్టత వస్తుందని భావించారు. పలు నియోజకవర్గాల్లో సిట్టిం గులకు పోటీగా కొందరు నేతలు ప్రయ త్నాల్లో ఉన్నారు. వీరంతా ఎమ్మెల్యేలకు పోటీగానే కార్యక్రమాలు చేపడుతున్నారు. అసమ్మతులు కొన్నిచోట్ల వ్యవహారాలు తీవ్రతరం చేస్తుంటే కొందరు బలమైన నేతలు, మాజీ ఎమ్మెల్యేలు తిరిగి పోటీ చేసేందుకు పావులు కదుపుతున్నారు. రెండు, మూడు నియోజకవర్గాలు మినహా యిస్తే అన్నిచోట్లా ఇదే పరిస్థితి. వీటి నుంచి బయటపడాలన్నా ముందు స్పష్టత వస్తే బాగుండనే అభిప్రాయంలో నేతలున్నారు. అయితే సిఎం జగన్ మాత్రం ఎవరినీ వదులు కోబోమని చెప్పడం సిట్టింగులకు ఊరట కలిగించే అంశంగా ఉంది. ఇదే సమయంలో కొన్ని కీలకమైన స్థానాల్లో టిక్కెట్ల కోసం బలమైన నేతలు తమకంటూ ఓ వర్గాన్ని ఏర్పాటు చేసుకుని వ్యూహాల్లో ▶ 2లో

సంబరాలు సరే.. అభివృద్ధి ఏదీ?

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారు.

అసంతృప్తితో ఉన్న ప్రజానీకం

అద్దంకి నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాన్ని బాపట్ల జిల్లాలో చేర్చడం పట్ల ఇప్పటికీ అసంతృప్తి తోనే ఉన్నారు. వేమూరు, రేపల్లె ప్రజానీకం కూడా తమని బాపట్ల జిల్లాలో కలపడాన్ని ఇష్టపడింది లేదు. తమది గుంటూరు జిల్లా అంటే ఆ గుర్తింపు వేరని ఒక బ్రాండ్‌గా ఉండేదన్న మాట ఇప్పటికి వారిలో ఉంది. ఏడాది కాలం గడిచినా జిల్లా కేంద్రంగా ఉన్న బాపట్లకు సరైన రవాణా సౌక్యాలు లేవు. బస్సులు మారి రావాల్సిన దుస్థితి నేటికీ ఉంది. కొత్తగా రైళ్ళను బాపట్ల రైల్వేస్టేషన్‌లో ఆపే ప్రయత్నాలు జరిగింది లేదు. పేరుకు జిల్లా కేంద్రమయినా నేటికీ ఆ స్థాయిలో వసతులు సమకూరిన పరిస్థితి లేదు. అత్యవసర వైద్యం కోసం చీరాల, గుంటూరు, తెనాలి వెళ్లాల్సి వస్తుంది. బాపట్లలో ఉన్న ప్రాంతీయ వైద్యశాలను జిల్లా వైద్యశాలగా మార్చి వైద్యసేవలు అందించాల్సి ఉంది. అది జరగలేదు. ప్రభుత్వ వైద్యకళాశాల భవనాల నిర్మాణం నేటికీ పునాది దశ కూడా దాటలేదు. బాపట్ల పట్టణాభివృద్ధికి రూ.10 కోట్లు, తాగునీటి సౌకర్యాల కల్పన కోసం రూ.18 కోట్లు ఇస్తానని సిఎం చెప్పారు గానీ నిధులు విడుదల చేయలేదు. ఇలా ఏ రంగంలో కూడా జిల్లా అభివృద్ధి చెందడం, అభివృద్ధి పనులు అమలయిన దాఖలాలు లేవు. ఇలాంటి పరిస్థితుల్లో బాపట్ల జిల్లా ఆవిర్భావం జరిగి సంవత్సరం పూర్తయ్యిందని జిల్లా కేంద్రంలోని అధికారపక్ష నేతలు సంబరాలు నిర్వహించడం పట్ల ప్రతిపక్ష నేతలు తప్పుబడుతున్నారు. ఈ సంబరాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలంటున్నారు. జిల్లా కేంద్రంలో అయినా అభివృద్ధి ఏమైనా జరిగిందా? అని ప్రశ్నిస్తున్నారు. మురుగు కాలువలు బాగుపడ్డాయా.? పారిశుధ్యం మెరుగుపడిందా.? వీధి దీపాలు అయినా వెలుగుతున్నాయా.? ఏడాది పూర్తయినా ఇంకా ప్రయివేటు భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగిస్తున్నారు.. బాపట్ల జిల్లా అయిన ఏడాది కాలంలో బాపట్లలో మౌళిక వసతులకు ఎంతమేర నిధులు ఖర్చుపెట్టారో చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. బాపట్ల ప్రజలు జిల్లా ఏర్పడింది కాబట్టి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలు మెరుగుపడతాయని ఆశించారు. కానీ పేదలకు కనీస వైద్యం కూడా అందించలేని దుస్థితిలో బాపట్లలో ఉందంటున్నారు.

నిబ్బరంగా వైసిపి ఎమ్మెల్యేలు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారు. దర్శి, కనిగిరి, మార్కాపురం తదితర నియోజకవర్గాల్లో ఈ పరిస్థితి ఉంది. ఇక్కడ పాలకపక్షంలో అయోమయమే నెలకొంది. నేతల మధ్య సమన్వయం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఈ ప్రభావం చూపిందనే చర్చ నడుస్తోంది. గిద్దలూరులో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ద్వితీయశ్రేణి నేతలు పావులు కదుపుతూనే ఉన్నారు. కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో అసమ్మతులు తారాస్థాయికి చేరాయి. సంతనూతలపాడు ఎమ్మెల్యే తమకు వద్దంటూ కరపత్రాలు కూడా మండలాల్లో వెలిశాయి. కొండపిలో రెండు గ్రూపుల మధ్య పరిస్థితులు భగ్గుమంటున్నాయి. ఒంగోలు, వైపాలెం నియోజకవర్గాల్లో తప్ప మిగతా చోట్ల పార్టీలో పరిణామాలు ఆందోళనకరంగానే ఉన్నాయి. సర్దుబాటు యత్నాలు సఫలం కాలేదు. ఏదేమైనా ప్రస్తుతం సిట్టింగు ఎమ్మెల్యేలకు భరోసా కనిపించినట్లు భావిస్తున్నారు.

'దగ్గుబాటి' ఇంట విషాదం

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం.

ప్రముఖుల నివాళి

– చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసిపి చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్, సినీ నటుడు అశోక్‌కుమార్ మంగళవారం మోహన్‌బాబు మృతదేహాన్ని సందర్శించి.. నివాళులర్పించారు.

– మోహన్‌బాబు మృతి పట్ల పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆయన మృతి ఆయన కుటుంబసభ్యులకు తీరని లోటన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అమెరికా నాసా వారి ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్–2023లో మార్కాపురం శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి ప్రపంచ ఛాంపియన్స్‌గా నిలిచారు. పాఠశాలకు చెందిన ఎన్‌వి.జస్వంత్ సాయి, ఎం. ధన్య, ఎం.శ్రీకావ్య, షేక్ సోహెల్, వైవి.సందీప్, వై.గోవర్ధన్ ప్రదర్శించిన ప్రపంచ స్థాయి లివింగ్ లైఫ్ ఇన్‌స్పేస్ ప్రాజెక్ట్‌కు ప్రపంచ స్థాయిలో ద్వితీయ స్థానం వచ్చినట్లు శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ నలుమూల నుంచి సుమారు 30కి పైగా దేశాలు అమెరికా నాసా వారి ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్–2023 పాల్గొన్నట్లు తెలిపారు. నాసా వారి ఎన్ఎస్ఎస్ కాంటెస్టుకు ప్రపంచవ్యాప్తంగా 138 ప్రాజెక్టులు ఎంపికైనట్లు తెలిపారు. అందులో 89 ప్రాజెక్టులు భారతదేశం నుంచి ఎంపికైనట్లు తెలిపారు. 54 ప్రాజెక్టులు శ్రీ చైతన్య నుంచి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల నాసా ఇన్‌ఛార్జి మరియు మెంటర్ ఎస్.రవి కిషోర్, విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల ప్రిన్సిపల్ టి. శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం అంజయ్య, ఆర్ఐ అనిల్, కో ఆర్డినేటర్ మల్లికార్జున్, డీన్ శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలతో పాఠశాల యాజమాన్యం

ఆటో కార్మికులపై చలానాలు నిలుపుదల చేయాలి

పామూరు : ఆటో కార్మికులపై ఈ చలానాలు, జరిమానాలు, ఆర్‌టిఒ, పోలీసుల దాడులను అరికట్టాలని సిఐటియు మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలనకు వ్యతిరేకంగా ఈనెల 5న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక కందుకూరు రోడ్, సిఎస్‌పురం రోడ్‌లో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనాలపై అధికారులు దాడులు నిర్వహించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అల్లాభక్షు, షేక్ ఖాశిం, మహదేవయ్య, చల్లా వెంకటేశ్వర్లు, కిష్టయ్య, ఖాజావలి, ప్రసాద్, జహింగీర్, మాధవ, నరసింహులు, బాషా పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

తహశీల్దారు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- మద్దిపాడు

మద్దిపాడు తహశీల్దారుగా జి. రజనీకుమారి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె ఒంగోలు డిఎస్ఒ కార్యాలయంలో పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా తహశీల్దారు రజనీ కుమారిని డిటీ మీనా, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఐ అనూషా, రెవెన్యూ సిబ్బంది అభినందించారు.

LOST our signed promissory notes, chequebooks & passbooks. If found please return to Kondapalli Padmalatha, Kondapalli Yogeswara Saikumar 7-579B, Near govt hospital, Karlapalem, Bapatla dist., 522111

పశువులకు టీకాలు వేయించాలి : ఎంపిపి

మద్దిపాడు : పశువులకు తప్పని సరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని ఎంపిపి వాకా అరుణ తెలిపారు. మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు గ్రామంలో పశువులకు మంగళవారం గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారి ఎం. కోటేశ్వరరావు, వైసిపి మండల కన్వీనర్ వాకా కోటిరెడ్డి, సర్పంచి ఏడు కొండలు, పశువైద్యసిబ్బంది నందకుమార్, ప్రసాద్, విష్ణు, రమేష్ పాల్గొన్నారు.

నరసింహారెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి-దర్శి

దర్శికి చెందిన కెవిఎన్ఆర్ నర్సరీ నిర్వాహకులు కెవి.నరసింహారెడ్డి నర్సరీ బ్రోయర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. విజయవాడలో మంగళవారం రాష్ట్రస్థాయి నర్సరీ బ్రోయర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ బ్రోయర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా చలపతిరావు, కార్యదర్శి కెవి.నరసింహారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డిని దర్శి నగర పంచాయతీ 6వ వార్డు కౌన్సిలర్ మోహన్‌రెడ్డి, పలువురు ప్రముఖులు అభినందించారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : Opp.చుండూరు పెట్రోల్ బంక్, అద్దంకి బస్టాండ్, ఒంగోలు

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 24.04.2023 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 438.64 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించుకోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంకట తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 8008812798

స్టికర్లు అందజేత

ప్రజాశక్తి-కొండపి

ఆటో డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ స్టికర్లను ఎస్ఐ వైవి.రమణయ్య మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆడో డ్రైవర్లకు ఇచ్చిన క్యూఆర్ కోడ్ స్టిక్టర్లల్లో వారి పూర్తి వివరాలు ఉంటాయని తెలిపారు. ప్రయాణికులు ఆటో ఎక్కినప్పుడు ఆటో నంబరు, పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 85 OF 2022
Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent
Vs
Patan Karim Khan And Others .... Opponent

దావా సమన్లు

Opp1) Patan Karim Khan S/O Mastan Khan, aged about 50 years. Occ-Business, C/o Madina Book Depo, Markapuram, Prakasam Dr. R/0 H.No 2-36. Near Jamie Masjid, Gorlla Gadda, Markapuram, Prakasam Dt.
Opp3) Shaik Akbar Basha, S/0 Mahammad Hanieef Basha, aged about 52 years, Occ-Junior Asst in Govt High School, P.Domnala, Prakasam Dt. R/0 D.No 06/425 B Islam pet. Markapuram, Prakasam Dt..
Opp : 5) Ravva Subrahamanayam, S/O Subba Rao, aged about 54 Years, Oce Lab Asst in S.V.K.P Degree College, Markapuram, Prakasam Dt R/O D.No 07-662-J-23-02, Near Srinivasa, Hall, Shivaji Nager, Markapuram, Prakasam Dt.

పై నెంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజర నిమిత్తమై తేదీ 11-04-2023 నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకుమీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క అక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

Order by
Deputy Registrar of Chits Ongole

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT, ONGOLE.
DISPUTE NO 81 OF 2022
Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent
Vs
Shaik Mababoob Subhani, And Others.... opponent

దావా సమన్లు

Opp1) Shaik Mababoob Subhani, S/0 Khasim Saheb, Oce Record Asst in Z.P High School Girls, Epurupalem. Chirala, Prakasam Dt. R/0 D.No 03-19-05 Kotha peta, Vetapalem mandal, Prakasam District.
Opp3) Tatiparthy Prabhakar Rao, S/0 Chinnaiah, Occ-Secendary Grade Teacher 0/0 M.P.P School, West Kasipuram village, Kurichedu mandal, Prakasam Dt. R/0 D.No 03-02-2 (2) Vital Nager, Perala, Chirala, Prakasam Dt. BApatla Dt (NEW)

పై నెంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజర నిమిత్తమై తేదీ 11.04.2023నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకుమీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క అక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

Order by
Deputy Registrar of Chits Ongole

HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT ONGOLE.
DISPUTE NO 25 OF 2022
Between
M/s Sri Sai Anjana Chit Funds India Pvt Ltd. Represented by its Foreman/Branch Manager, Ongole ....Disputent
Vs
Sura Sura Sankara narayana And Others.... opponent

దావా సమన్లు

Opp 2) 2) Shaik Samivullaiah, S/O Mohammad Ismail, Muslim, Oce-Inspector of Police (SEB Squad)C/0 Taluka Police Station, Ongole. R/0 D.No 309 Siva Sai Residence, Nagulapadu Road, near Addanki North, Prakasam District.
5) Meda Srinivasa Rao, S/0 Nageswara Rao hindu, Occ- Sub Inspector of Police, Occ- Information and Technology,0/0 District Police Office, Ongole. Prakasam District. R/O DNo 03-110, Rail way Station Road, Reddy Gudem, Guntur District.

పై నెంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననునూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు పై నెంబర్ దావా మీయొక్క హాజర నిమిత్తమై తేదీ 11-04-2023 నకు వాయిదా అయి యున్నది కనుక ఆరోజు ఉదయం 10 .30 నిమి.లకుమీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క అక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకముగా తెలియజేయవలేయను లేని యెడల నీకు పరోక్షంగాతీర్మాణం చేయబడును అని తెలియజేయడమైనది

Order by
Deputy Registrar of Chits Ongole

భారీగా రేషన్ బియ్యం పట్టివేత

ఉప్పుగుండూరులో వరుసగా మూడోసారి విజిలెన్స్ దాడులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులో భారీగా రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఉప్పుగుండూరులో రేషన్ బియ్యం అక్రమంగా తరలిపోతున్నాయని సమాచారం అందడంతో విజయవాడకు చెందిన విజిలెన్స్ అధికారులు మూడు రోజులపాటు రెక్కీ నిర్వహించి సోమవారం అర్ధరాత్రి దాడులు చేశారు. ఈ క్రమంలో ఆటోలో తరలిపోతున్న బియ్యాన్ని కూడా పట్టుకున్నారు. వివరాల మేరకు ఉప్పుగుండూరులో ఒంగోలుకు చెందిన ఒక మేయరు భర్త రైస్ మిల్లును అద్దెకు తీసుకొని నేరుగా రేషన్ బియ్యం కొనుగోలుచేసి స్టోరెక్సు వేసి 25 కేజీలు ప్యాక్ చేసి అధికరేట్లకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విజయవాడ విజలెన్స్ అధికారులు దాడులు నిర్వహించగా బాగోతం బట్టబయలైంది. సుమారు రెండువేల బస్తాల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. పాలీష్ చేసిన బియ్యం లారీలకు లోడు చేస్తుండగా పట్టుకున్నారు. అదేవిధంగా రేషన్ బియ్యం ఆటోలో 100బస్తాలు తరలిపోతుండగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ బియ్యం తిమ్మసముద్రం నుంచి వస్తున్నట్లు సమాచారం. ఇదిలాఉండగా ఉప్పుగుండూరులో అద్దెకు తీసుకున్న రైస్ మిల్లులో నేరుగా రేషన్ బియ్యం కొనుగోలు 15రూపాయల అమ్మకం 50 రూపాయల చొప్పున ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు స్టోరెక్స్ వేసిన బియ్యం ఏమాత్రం తేడాకనిపించదు. అసలు బిపిటీ బియ్యం లానే ఉంటాయి. ఈ నేపథ్యంలో రెండుసార్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంటు దాడులు నిర్వహించారు. మొదటిసారి భారీ మొత్తంలో 5వేల బస్తాలకు పైగా పట్టుబడ్డాయి. రెండోసారి 1500 బస్తాల వరకు పట్టుబడ్డాయి. తిరిగి ఇది మూడోసారి సుమారు 2వేల బస్తాల వరకు పట్టుబడినట్లు సమాచారం. పట్టుబడిన ప్రతిసారి కేవలం నామమాత్రంగా కేసులు నమోదు చేయడంతో అక్రమార్కుల చేతివాటం ఏమాత్రం ఆగలేదు. దాంతో పేదలకు చెందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. ప్రతిసారి దాడులు నిర్వహించడం పట్టుబడిన బియ్యం స్వాధీనం చేసుకోవడం నామమాత్రంగా కేసులు నమోదు చేసి వదిలివేయడంతో అక్రమార్కుల చేతివాటం ఏమాత్రం ఆగడంలేదు. ఇంతమొత్తంలో రేషన్ బియ్యం తరలిపోతుంటే వారిపై కఠిన చర్యలు లేకపోవడం ఏమిటనేది చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమార్కులపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని పేదలకు చెందాల్సిన బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉప్పుగుండూరులో రైస్ మిల్లులో పట్టుబడ్డ రేషన్ బియ్యం

సాంకేతిక పరిజ్ఞానంపై పోలీసుల దృష్టి

ప్రజాశక్తి-పర్చూరు

దొంగతనాలు చేసి పోలీసులను తప్పించుకొని పారిపోతున్న నేరస్తులను పట్టుకునేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించటంపై పోలీసులు దృష్టి సారించారు. సిసి కెమెరాలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పర్చూరులోని ప్రధాన కూడళ్లలో 5 సంవత్సరాల క్రితం దాతల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. కొద్ది కాలానికే అవి మూలనపడ్డాయి. కొంతకాలం పలుచోట్ల చోరీలు జరిగినా నిఘా కెమెరాలు పనిచేయకపోవటంతో నిందితులను పట్టుకోవటంలో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వ్యాపారులు ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాల సహాయంతో కొన్ని కేసులను పోలీసులు ఛేదించగలిగారు. దీని ప్రాముఖ్యతను గుర్తించి సిసి కెమెరాల వాడకంపై ప్రత్యేక దృష్టి సారించారు. లోగడ ఏర్పాటు చేసిన వాటిని పరిశీలించి మరమ్మతులు చేపట్టేందుకు ఎస్ఐ సిహెచ్ చెంచుప్రసాద్ చర్యలు తీసుకున్నారు. పాత వాటిల్లో పనికిరానివి తీసేసి దాతల సహకారంతో కొత్త కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు అందించిన సహకారంతో పర్చూరులోని ప్రధాన కూడళ్లలో 32 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. 5 మెగా ఫిక్సల్ టెక్నాలజీతో రాత్రి సమయంలో కూడా వచ్చే విధంగా ఏర్పాట్లు చేశారు. పర్చూరు బొమ్మల సెంటర్‌లో 8, ఉప్పుటూరు వంతెన వద్ద 2, నాగులపాలెం కూడలి వద్ద 3, బస్టాండ్ దగ్గరలో 4, జాగర్లమూడి రోడ్డు మలుపు వద్ద 3, వై జంక్షన్ వద్ద 4, చీరాల రోడ్డులో 5 కెమెరాలు ఏర్పాటు చేశారు. పర్చూరులో దొంగతనం చేసి ఎటువైపు పారిపోయినా కూడా గుర్తు పట్టేందుకు సిసి కెమెరాలు దోహదపడతాయని ఎస్ఐ చెంచు ప్రసాద్ వివరించారు.

సిసి కెమెరాలు అమర్చుతున్న దృశ్యం

ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టీసి డ్రైవర్లు సహకరించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో నానాటికీ పెరుగుతున్న ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆర్టీసి డ్రైవర్లు సహకరించాలని మార్కాపురం సిఐ ఎం భీమానాయక్ కోరారు. మంగళవారం స్థానిక ఎపిఎస్ఆర్‌టిసి డిపోలో డిపో మేనేజర్ ఎఎస్ నరసింహులు అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లతో సిఐ భీమా నాయక్ మాట్లాడారు. పట్టణంలో వాహనాల సంఖ్య పెరిగిందన్నారు. రహదారులు మాత్రం ఇరుకుగా ఉన్నాయన్నారు. డ్రైవర్లుగా కొన్ని నిబంధనలు పాటిస్తే ట్రాఫిక్ కొంతమేర తగ్గించవచ్చనే ఆలోచనతో పట్టణంలోని ఐదు ప్రాంతాల్లో మాత్రమే ఆర్టీసి బస్సులను నిలుపుదల చేయాలని గుర్తించినట్లు చెప్పారు. కోర్టు సెంటర్, పాత బస్టాండు, గడియారం స్తంభం సమీపంలో చెప్పుల షాపుల వద్ద, కంభం బస్టాండ్ సెంటర్‌లలో మాత్రమే బస్సులను నిలుపుదల చేయాలన్నారు. గతంలో మాదిరిగా ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపరాదన్నారు. గుర్తించిన ప్రదేశాల్లో బస్సులు నిలుపు స్థలం అని బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రైవర్లు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

నైపుణ్యాలతోనే ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి-వేటపాలెం: కేవలం పట్టా అందుకోవడమే లక్ష్యంగా కాకుండా నైపుణ్యాలను కూడా మెరుగు పరచుకుంటే అవకాశాలు మెండుగా లభిస్తాయని చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ పేర్కొన్నారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం డిప్లమా డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ మనదేశంలో ప్రతి సంవత్సరం ఎంతో మంది విద్యార్థులు చదువు పూర్తి చేసి బయటికి వస్తున్నారని, అయితే అందులో కొందరికి మాత్రమే మంచి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు. దీనికి కారణం నైపుణ్యాలు లేకపోవటమేనని పేర్కొన్నారు. విదేశాలలో లక్షల్లో వేతనాలు లభిస్తుంటే మనదేశంలో మాత్రం వేలల్లోనే జీతాలు ఉంటున్నాయని చెప్పారు.

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

గెల్లా అన్నమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-పంగులూరు

ఈ నెల 28వ తేదీ మంగళవారం, ముప్పవరం గ్రామంలో మరణించిన గెల్లా పోతులూరి భార్య అన్నమ్మ చిత్రపటానికి మంగళవారం అద్దంకి శాసనసభ్యుడు గొట్టిపాటి రవికుమార్ పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అన్నమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై గత మంగళవారం మరణించింది. విషయం తెలుసుకున్న శాసనసభ్యుడు రవికుమార్ ముప్పవరం గ్రామంలోని ఆమె స్వగృహానికి వచ్చి నివాళులర్పించారు. అన్నమ్మ అకాల మరణం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. అన్నమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రావూరి రమేష్, పార్టీ నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, అల్లమనేని బ్రహ్మానందం (స్వామి), నార్నే శ్రీను, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు (చిన్న), జాగర్లమూడి పూర్ణచంద్రరావు, తెలగతోటి రాధాకృష్ణ, నియోజవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, నాగిరెడ్డి, బయటమంజులూరు మాజీ సర్పంచి శివరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మందిరంపై కళాకారుల ఆటా పాటా

అంబరాన్నంటిన మందిరాల సంబరాలు

ప్రజాశక్తి-చీమకుర్తి: రామతీర్థం తిరునాళ్ల సందర్భంగా మంగళవారం చీమకుర్తిలో ఆరు విద్యుత్ మందిరాలపై సంబరాలు అంబరాన్నంటాయి. వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మందిరాలపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా మందిరాలపై సినీ, టివి ఆర్టిస్టులు తమ కార్యక్రమాలతో ఉర్రూతలూగించారు. కార్యక్రమాలను తిలకించడానికి జిల్లా పలు మండలాల నుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. స్థానిక శిద్దావారి బజారులో టిడిపి ఆధ్వర్యంలో ఒక మందిరం ఏర్పాటు చేశారు. స్థానిక వైసిపి ఆధ్వర్యంలో బూచేపల్లి కల్యాణ మండపం ఆవరణలో చైతన్య పాఠశాల ఆవరణలో, హెచ్‌పి పెట్రోలు బంకు పక్కన మూడు మందిరాలు ఏర్పాటు చేశారు. స్థానిక ఎంఎస్ఆర్ కళాశాల సెంటర్‌లో మద్దిపాడు ఏఎంసి మాజీ ఛైర్మన్ మారంవెంకారెడ్డి ఆధ్వర్యంలో మందిరం ఏర్పాటు చేశారు. మందిరంపై మారంవెంకారెడ్డి పాల్గొని మాట్లాడారు. స్థానిక హరిహరక్షేత్రం ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధర్యంలో ఏర్పాటు చేసిన మందిరంపై రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. వైసిపి మందిరాలపై జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకరబాబు మాట్లాడారు. టిడిపి ప్రభపై మాజీ ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ పాల్గొన్నారు.

పొతకమూరు సచివాలయంలో చోరీ

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని పొతకమూరు సచివాలయంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు తాళాలు పగలగొట్టి జిరాక్స్ మిషన్‌తో పాటు లామినేషన్ మిషన్ పగలగొట్టి రెండు కంప్యూటర్లను దొంగలించారు. దీనిపై స్థానిక పోలీసుస్టేషన్‌లో పంచాయతీ కార్యదర్శి నాయక్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎస్ఐ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఈర్ల గంగమ్మ తల్లి దేవాలయం వద్ద కొండయపాలెం గ్రామానికి చెందిన నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త ధూళిపాళ్ల రామ గోవిందు రూ.7 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. రేపు జరిగే తిరునాళ్లకి వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించే ఏర్పాటు చేశామని తెలిపారు. దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా భోజనశాల ఏర్పాటు చేశామని దేవాలయ కమిటీ తెలిపారు.

6న మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల ఆరో తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని మండల ప్రజా పరిషత్ అధికారి ప్రద్యుమ్నకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం మండల పరిషత్ అధ్యక్షుల అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సాధారణ సర్వసభ్య సమావేశంలో మండలంలో జరుగుతున్న వ్యవసాయ కార్యక్రమాలు, ఉద్యానవన శాఖ, సాగునీరు, తాగునీరు, పశుసంవర్ధక శాఖ పలు అంశాలపై సమీక్షా కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి డివి లలితకుమారి

వాడివేడిగా మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపిపి డివి లలిత కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో స్వపక్షంలోనే విపక్షంగా వాడివేడిగా కొనసాగింది. ఒకే పార్టీకి చెందిన సభ్యులే అధి కారులను పలు ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశారు. ఈ సమావేశంలో షాడో సర్పంచ్‌లు అధికారులను అనేక అంశాలపై నిలదీ యడం విశేషం. ప్రతిపక్ష సభ్యులు లేకుండానే జరిగిన ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్ పలు అంశాలపై అధికారులు వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. ముఖ్యంగా భట్టిప్రోలు జగనన్న కాలనీలో ఇప్పటికే రెండు విడతలుగా మండల పరిషత్ నుంచి పైపులైను నిర్మాణానికి నిధులు కేటాయించారని, ఆ నిధులతో చేసిన పనులు ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదని పేర్కొన్నారు. నేటికీ గృహాలు నిర్మించుకునే వారికి గుక్కెడు నీళ్లు లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు అప్పగించిన కాంట్రక్టర్‌కు నిధులు కూడా చెల్లించినా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. దాని కోసం మరోమారు నిధులు కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. సభ్యుల ఆమోదం, సంతకాలు లేకుండానే ఒకే వ్యక్తికి పైపులైను పనులు అప్పగించడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. ఎంతమందికి ఈ అవినీతిలో భాగస్వామ్యం ఉందో తెలియాలని పట్టుబట్టారు. ఇప్పటికే స్థలాల కొనుగోలులో అవినీతి జరిగిందని గృహాలకు అందించే ఇనుములో కూడా తక్కువ మెటీరియల్ అందిస్తున్నారని ఆరోపించారు. పాలకవర్గం ప్రొటోకాల్ పాటించటం లేదని, స్టేజిపై నిబంధనలకు విరుద్ధంగా కొందరు కూర్చుని ఆదేశాలు ఇవ్వటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉదయ్‌భాస్కరి, ఎంపిడిఒ చంద్రశేఖర్, డిటి, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

నేడు లేగ దూడల అందాల పోటీలు

ప్రజాశక్తి-రేపల్లె

మండల పశు వైద్య అధికారి ప్రవీణ్ కుమార్

మండలంలోని బేతపూడి గ్రామంలో ఎంపీపీ స్కూల్ ఆవరణలో లేగ దూడల అందాల పోటీలు బుధవారం ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నామని మండల పశు వైద్య అధికారి ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పశు సంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీల్లో ఆవు దూడలు, గేదె దూడలు 0–6 నెలలు వయసు లోపు దూడలను ఆసక్తి వున్న పశుపోషకులు తీసుకుని వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుని పోటీల లో పాల్గొనాలని అన్నారు. అందాల పోటీలో విజేతలకు (దూడలు) మొదటి, రెండు, మూడో బహుమతులు ఇస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి దూడ యజమానులకు ప్రోత్సాహక బహుమతులు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. న్యాయ నిర్ణేతలుగా సహాయ సంచాలకులు వ్యవహరిస్తారు. ముఖ్య అతిథిగా జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి పాల్గొంటారని డాక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

చెక్కును అందజేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

ఆసరా చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-యద్దనపూడి

మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం స్వయం సహాయ సంఘ సభ్యులకు ఆసరా మూడో విడత చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎంపిడిఒ కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. యద్దనపూడి మండలంలో 621 గ్రూపులకు రూ.5.37 కోట్ల మేర ఆసరా వచ్చింది అని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు లక్ష్మీనారాయణమ్మ, సర్పంచులు వలేరు రేణుకా బాలకోటేశ్వరరావు, సుజాత, అన్నమ్మ, అప్పయ్య చౌదరి, వెంకటప్పయ్య, ఎంపిటిసి సభ్యుడు సతీష్, ఎపిఎం వెంకటరావు, సిసిలు మహేష్, రవి, జయరామిరెడ్డి, ఎస్ఐ రత్నకుమారి, ఎఎస్ఐ శేషసాయి, ఎంపిపి రజని, నాయకులు వేణు, కోటేశ్వరరావు, వీరారెడ్డి, బసివిరెడ్డి, చిలుకూరి కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభోత్సవం చేస్తున్న కృష్ణ చైతన్య

సీసీ రోడ్డును ప్రారంభించిన కృష్ణ చైతన్య

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామం పంచాయతీలోని బల్లికురవ నుంచి సంతమాగులూరు వెళ్లే రహదారిలో, రోడ్డు నుండి ఈర్ల గంగమ్మ తల్లి దేవస్థానం వరకు నూతనంగా 20 లక్షల రూపాయలతో వేసిన సిసి రోడ్డును మంగళవారం వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య ప్రారంభించారు. అనంతరం గంగమ్మ తల్లి దేవస్థానం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపీపీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ మండల ఇన్‌ఛార్జులు, సచివాలయ కన్వీనర్లు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు..

చలో ఢిల్లీకి తరలిన నాయకులు

ప్రజాశక్తి-పంగులూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి లక్షలాదిమంది ప్రజలు దేశ రాజధానికి చేరుకుంటున్నారని రైతు సంఘం బాపట్ల జిల్లా నాయకులు తెలిపారు. ఈ నెల 5వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్ మైదానంలో ఆల్ ఇండియా కిసాన్ సభ, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో, జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుంచి పలువురు నాయకులు రైళ్లలో బయలుదేరి వెళ్లారు. ఈపాటికే కొంతమంది ఢిల్లీ నగరానికి చేరుకోగా, మరి కొంతమంది రైళ్లలో ఢిల్లీకి చేరువలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకుడు బత్తుల హనుమంతరావు 'ప్రజాశక్తి'తో మొబైల్ ఫోన్ ద్వారా మాట్లాడుతూ ప్రయాణం విశేషాలను తెలియజేశారు. చలో ఢిల్లీ కార్యక్రమానికి విజయవాడ నుంచి రైల్లో బయలుదేరి వెళుతుండగా, ఆ రైల్లోనే ఉన్న కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన రైతులు, రైతు నాయకులు కలిశారని, ప్రయాణం ఉత్సాహంగా సాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలకు, ఆయా రాష్ట్రాల్లో ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో తమకు చెప్పారని అన్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది రైతులు ఈ కార్యక్రమానికి హాజరవుతుండగా, ఆంధ్రప్రదేశ్ నుంచి భారీ సంఖ్యలో రైతులు, కూలీలు, కార్మికులు హాజరవుతున్నారని బత్తుల హనుమంతరావు తెలిపారు. రాష్ట్రాలు, భాషలు వేరైనా ఆశయం ఒకటే కావడంతో తామంతా ఒకరికొకరు సహకరించుకుంటూ ప్రయాణిస్తున్నామని, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆయన చెప్పారు. రైతు సంఘం జెండాలు చేత పట్టుకొని నినాదాలు చేసుకుంటూ ఈ ప్రయాణంలో రైతు సంఘం మార్టూరు మండల నాయకులు బత్తుల హనుమంతరావు, సాంబయ్య, వీరవల్లి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, హనుమంతరావు, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, సిఐటియు పంగులూరు మండల కార్యదర్శి గుడిపాటి మల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమానికి రైలులో వెళుతున్న రైతు సంఘం నాయకులు

దేశంలోనే బాపట్లకు ఎనలేని ఖ్యాతి: కోన

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా బాపట్ల జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. మంగళవారం బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల, సెర్ప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బాపట్ల ఆవిర్భావ తొలి వసంతోత్సవ వేడుకలకు రఘుపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ చారిత్రకంగా బాపట్లకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. పద్యం పుట్టిన గడ్డగా, భారతాన్ని గట్టెక్కించిన సీమగా బాపట్ల కీర్తి అజరామరమైందన్నారు. బౌద్ధానికి ఆయువు పట్టుగా, ఎఱ్ఱాప్రగడ, శ్రీనాథుడు వంటి మహోన్నతులు నడయాడిన నేలగా బాపట్ల జిల్లా ప్రసిద్ధిగాంచింది. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ బాపట్ల కొత్త జిల్లా అయినప్పటికీ సౌకర్యాల కల్పనలో మేటిగా నిలిచిందని చెప్పారు. ఎన్నో బాలరిష్టాలను అధిగమించి సంవత్సర కాలంలోనే పూర్తి స్థాయి జిల్లా గా ఎదిగిందన్నారు. సభకు బాపట్ల ఆర్ట్స్ అండ్ సన్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్ల్యూజికె మూర్తి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు, జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు అసోసియేషన్ అధ్యక్షులు బివి రత్నగుప్తా, సెర్ప్ సంస్థ కార్యదర్శి సిహెచ్ పార్థసారథి, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, వైసిపి నాయకులు సిహెచ్ నారాయణరెడ్డి, శిరీష, కె శివరాం ప్రసాద్, జ్యోతి, చంద్రమౌళి, నందిరాజు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

బాపట్ల సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి

బాపట్ల జిల్లాగా రూపుదిద్దుకున్న ఏడాదిలోనే బాపట్ల సర్వతో ముఖాభివృద్ధికి ఎంతో కృషి చేశామని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. బాపట్ల పట్టణంలో ఫైర్ స్టేషన్ నుంచి తహశీల్దారు కార్యాలయం వరకు రూ.కోటి 32 లక్షల 80 వేలతో నూతనంగా నిర్మించిన సిమెంటు రోడ్డును మంగళవారం కోన అధికారులు వైసిపి నాయకులతో కలిసి కోన రఘుపతి ప్రారంభించారు. పట్టణంలో ఈ అంతర్గత రహదారికి చీరాల–పేరాల ఉద్యమ నాయకులు ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మార్గ్‌గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా రఘుపతి మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఆవిర్భావ వసంత తొలి వసంతోత్సవం సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ పట్టణంలో ఉప్పరపాలెం, అక్బర్ పేట వైపు నుంచి తహశీల్దారు కార్యాలయం, పోలీస్ స్టేషన్, సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఈ రహదారితో ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇదేగాక పట్టణంలో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు ట్రాఫిక్ సమస్య నియంత్రించేందుకు అన్ని రహదారుల విస్తరణకు కోట్లాది రూపాయలు వెచ్చించామన్నారు. ప్రధానంగా బాపట్ల రైల్వే స్టేషన్ రోడ్డు, శివాలయం, కాలేజీ రోడ్డు, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల నుండి మార్కెట్ కమిటీ యార్డ్ వరకు జాతీయ రహదారిని సైతం విస్తరణ చేశామన్నారు. రహదారుల విస్తరణ బాపట్లలో కోన మార్కుగా నిలుస్తుందనడంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు కవిత, మునిసిపల్ కమిషనర్ భాను ప్రతాప్, మున్సిపల్ డిఈ శ్రీనివాసులు, డిఎస్‌పి శ్రీనివాసరావు, పట్టణ సీఐ కృష్ణయ్య, రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్, వైసిపి నాయకులు సయ్యద్ పీర్, చేజర్ల నారాయణరెడ్డి, మాల్యాద్రి, బుల్లెట్ బుల్లిరెడ్డి, జోగి రాజా వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోన రఘుపతి

వికలాంగులకు చెక్కులు పంపిణీ చేస్తున్న కలెక్టర్

ప్రభుత్వ సాయాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల

వికలాంగులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబ పరిస్థితులు మెరుగుపరచుకోవాలని బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. మంగళవారం బాపట్ల కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఎఫ్ డిసి (జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ) సహకారంతో రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో రూ.35 లక్షల రుణాల చెక్కులను వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ దివ్యాంగుల జీవనోపాధికి ప్రభుత్వం నామమాత్రం వడ్డీతో రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడుగురు వికలాంగులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున రుణం మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, వీఆర్వో కె లక్ష్మి శివజ్యోతి విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ సిబ్బంది, పలువురు వికలాంగులు పాల్గొన్నారు.

ఏం సాధించారని ఈ సంబరాలు?

ఏ నిధులు ఖర్చు చేస్తున్నారో ప్రజలకు తెలపాలి: నరేంద్రవర్మ

ప్రజాశక్తి బాపట్ల

బాపట్ల జిల్లా ఆవిర్భవించిదని యేడాదికి ఒకసారే సంబరాలు కాగా బాపట్లలో ప్రతిరోజూ దోమలు ప్రజలపై సంబరాలు చేసుకుంటున్నాయని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ ఎద్దేవా చేశారు. మంగళవారం బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరేంద్రవర్మ విలేకరులతో మాట్లాడారు. బాపట్లలో అనేక సమస్యలుంటే వాటిని పక్కనపెట్టి ఈ సంబరాలు ఎందుకు చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. బాపట్లలో దోమలు నివారించారా? మురుగు కాలువలు బాగుపడ్డాయా? పారిశుధ్యం మెరుగుపడిందా? అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ సిబ్బంది ముక్కుపిండి పన్నుల రూపంలో వసూలు చేస్తున్న కోట్లాది రూపాయలతో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించకుండా ఎమ్మెల్యే సొంత ప్రచారాలకు వినియోగించడం దారుణమన్నారు. సంబరాలకు ఏ నిధులు ఖర్చుచేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఏడాది పూర్తయినా ఇంకా ప్రైవేటు భవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగిస్తున్నారు. బాపట్ల జిల్లా అయిన ఏడాది కాలంలో బాపట్లలో మౌలిక వసతులకు ఎంతమేర నిధులు ఖర్చుపెట్టారో ప్రకటించాలన్నారు. జిల్లాకు తగ్గట్టు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలు మెరుగుపడతాయని ఆశించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోందని పేర్కొన్నారు. రూ.550 కోట్లతో మెడికల్ కళాశాల తీసుకొచ్చానని సన్మానాలు చేయించుకున్నారు. శంఖుస్థాపన చేసి రెండేళ్లు పూర్తయ్యింది. పునాదులకే కుస్తీ పడుతున్నారు. ఏడాదిలో సాధించిన పురోగతి ప్రగతిపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. పట్టణంలో నిర్మిస్తున్న రహదారిలో నిర్మాణంలో భారీగా అక్రమాలు జరిగాయని నరేంద్రవర్మ ఆరోపించారు. అష్టవంకరలు తిరిగిన రోడ్డు, మురుగు కాలువలకు బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబరాల పేరుతో ప్రజలను మభ్యపెట్టడం మానేసి బాపట్ల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు సమావేశంలో గొలపల శ్రీనివాసరావు, ముక్కామల శివ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరేంద్రవర్మ

హరిహరక్షేత్రం వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని హరిహరక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశాఖ శారదాపీఠం స్వరూపానంద్రేంద్ర స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పర్యవేక్షణలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహాగణపతి పూజ, కలశ ప్రతిష్టలు,హోమాలు నిర్వహించారు. ఆలయ సముదాయాలను విద్యుత్ దీపాలు, పూలు, మామిడి తోరణాలతో శోభాయమానంగా అలంకరించారు. సాయంత్రం అయ్యప్ప పడిభజన నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ హరిహరక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహా పూర్ణాహుతి, మహాకుంభాభిషేకం, నగరోత్సవం, శాంతి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా ట్రస్టు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్,శృతి దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు,శిద్దా హనుమంతరావు దంపతులు, శిద్దా సూర్యప్రకాశరావు దంపతులు, శిద్దా పెదబాబు, శిద్దా సాయిబాబు దంపతులు, బొమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం దంపతులు, శిద్దా సురేష్ దంపతులు,శిద్దా శ్రీనివాసరావు, గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ గిరిబాబు దంపతులు, నూనె హేమ సుందరరావు, ఉదయ్ దంపతులు, బి. కిరణ్ పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న శిద్దా రాఘవరావు దంపతులు

విశ్రాంత పంచాయతీ కార్యదర్శి వలి మృతి

నివాళులర్పించిన సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

విశ్రాంత పంచాయతీ కార్యదర్శి షేక్ వలి (73) సోమవారం రాత్రి మతి చెందారు. ఈయన గత కొంత కాలంగా బెంగుళూరులో తన చిన్న కుమారుడు ఇఫ్తికార్ వద్ద ఉంటున్నారు. ఇటీవల అస్వస్థతకు గురయ్యాడు. అక్కడే చికిత్స పొందుతూ మతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వలి అంత్యక్రియలు శింగరాయకొండలో మంగళవారం నిర్వహించారు. శింగరాయకొండకు చెందిన షేక్ హసన్ సాహెబ్ మస్తాన్ బి దంపతులకు రెండోసంతానంగా వలి జన్మించారు. 1975లో సిపిఎం సర్పంచి కొనసాగుతున్న దేశంశెట్టి వెంకటేశ్వర్లు వలిని సింగరాయకొండ పంచాయతీలో బిల్ కలెక్టర్‌గా చేర్చుకున్నారు. కొద్ది కాలంలోనే వలి గుమస్తా, పంచాయతీ కార్యదర్శిగా ప్రమోట్ అయ్యారు. ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతూనే మార్క్సిస్టు ఉద్యమానికి విస్తత సహకారం అందించేవారు. కార్యదర్శిగా పనిచస్తూనే సింగరాయకొండ సిపిఎం కార్యదర్శి అహ్మద్‌తో మార్క్సిస్టు ఉద్యమ నిర్మాణానికి దోహదపడ్డారు. తొలినాళ్ళలో మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలకు ఆశ్రయం ఇచ్చింది కూడా ఈయనే. పంచాయతీ సమితి వ్యవస్థ నుంచి 2008 వరకూ కార్యదర్శిగా శింగరాయకొండ, మూలగుంటపాడు, కరేడు, ఎం.నిడమానూరు, ఆదిపూడి, పమిడిపాడు, కంభం తదితర ప్రాంతాల్లో పనిచేశారు. పనిచేసిన చోటల్లా ప్రజల పక్షపాతిగా వ్యవహరించారు. ఇతర పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ వ్యవస్థ, పరిపాలన, నిధులు కేటాయింపు ప్రజాసమస్యల పరిష్కారం గురించి సూచనలు ఇచ్చేవారు. తన సర్వీసులో ఎక్కువ కాలం శింగరాయకొండలో పనిచేశారు. వలి పనిచేసిన తొలినాళ్లలో కొత్తగా రూపుదిద్దుకున్న స్టాలిన్ నగర్, డాక్టర్ తోట, బైరాగి మాన్యం, బాలయోగి నగర్ వంటి గ్రామాల ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చారు. ప్రధానంగా తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సమస్యలను తక్షణం పరష్కరించేవారు. అప్పట్లో ఇండస్ట్రియల్ పరిధిలో ఉన్న గుజ్జుల యల్లమందారెడ్డి నగర్ లో నివసిస్తున్న 40 కుటుంబాలను ఖాళీ చేయాలని ప్రభుత్వ అధికారులు వత్తిడి తెచ్చారు. ఆ కాలనీ సమస్యపై ఉద్యమం చేస్తున్న సిపిఎం, న్యూడెమొక్రసీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఇంటిపన్ను విధించి స్థిరనివాసం కల్పించడంలో వలి దోహదపడ్డారు. తొలి నుంచి వామపక్ష వాదిగా , సిపిఎం అభిమానిగా ముద్రపడిన వలి అన్ని వామపక్ష పార్టీల పట్ల ఆసక్తిగా ఉన్నారు. ఆయనకు భార్య జిలాని బేగం ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు డాక్టర్ అబ్దుల్ కరీం వైద్యుడిగా గుంటూరులో స్థిరపడ్డాడు. చిన్న కుమారుడు ఇఫ్తికార్ వలి అన్నయ్యకు దత్తత వెళ్ళారు. ఇఫ్తికార్ బెంగుళూరులో వ్యాపారంలో స్థిరపడ్డారు. వలి మృతదేహాన్ని పలువురు కమ్యూనిస్టు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం నెల్లూరు జిల్లా కందుకూరు నాయకులు ముప్పరాజు కోటయ్య, జి. వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు గంటెనపల్లి శ్రీనివాసులు, మండల కన్వీనర్ టి. రాము, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు నాంచార్లు, అల్లు వెంకటేశ్వర్లు, ఎస్‌కె. అహ్మద్ ప్రజాశక్తి సిబ్బంది ఎ.సువర్ణరాజు పడిదపు రవికుమార్, ఇ.మహేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ సంధాని బాషా, కూనపు రెడ్డి వెంకట సుబ్బారావు, వైసిపి నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాలే రంగారెడ్డి, షేక్ సలీం బాషా, షేక్ పటేల్ , దొడ్డ కరుణాకర్ రెడ్డి, శింగరాయకొండ గ్రామపంచాయతీ సిబ్బంది రామయ్య ,నక్క శ్రీనివాసులు, నక్క మాల్యాద్రి, నరసింహ ఉన్నారు.

వలి (ఫైల్)

నివాళులర్పిస్తున్న ముప్పరాజు కోటయ్య

విలువలతో కూడిన వ్యాపారం చేస్తున్నాం

- ఇతరుల భూములను ఆక్రమించాల్సిన అవసరం మాకు లేదు
- మా వ్యాపారానికి బాలినేని శ్రీనివాసరెడ్డికి ఎలాంటి సంబంధమూ లేదు
- ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి కుందా భాస్కర్‌రెడ్డి

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

తాము చేసే వ్యాపారం విలువలతో కూడుకున్నది అని, ఎవరి భూములు ఆక్రమించి వ్యాపారం చేయాల్సిన అవసరం తమకు లేదని ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి కుందా బాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బంధువుననే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యాపారాలకు బాలినేని శ్రీనివాసరెడ్డికి ఎలాంటి సంబంధమూ లేదన్నారు. 1955 సంవత్సరం నుంచి తాను వ్యాపార రంగంలో ఉన్నానని, ఎలాంటి మచ్చ తనపై లేదని వివరించారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం చౌడపల్లిలోని భూముల్లో నిర్మిస్తున్న తన హౌసింగ్ ప్రాజెక్టుపై జనసేన పార్టీ కార్పొరేటర్ పీతలమూర్తి చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని చెప్పారు. చౌడపల్లిలోని భూములను తాను 2004లో కొంతమందితో కలిసి కొన్నామని, అప్పటికి బాలినేని శ్రీనివాసరెడ్డితో తనకు ఎలాంటి బంధుత్వమూ లేదని చెప్పారు. 2011లో బాలినేని శ్రీనివాసరెడ్డితో తనకు బంధుత్వం ఏర్పడిందన్నారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన లే అవుట్‌కూడా నిబంధనల ప్రకారమే అన్నీ రకాల అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వే నెంబర్ 218,225, 226,227లోని ఐదు ఎకరాలకు ప్రభుత్వ పోరంబోకు, చెరువులను ఆక్రమించి నిబంధనలకు విరుద్దంగా కాంపౌండ్ వాల్, రహదారి నిర్మిస్తున్నామని ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. తాను కొనుగోలు చేసిన భూమిలో ఎలాంటి చెరువులు, పోరంబోకు స్థలాలు లేవని స్పష్టం చేశారు. ఆభూములు పూర్తిగా ప్రైవేటు భూములని, ప్రైవేటు వ్యక్తుల నుంచి మార్కెట్‌లో కొనుగోలు చేసి లే అవుట్ కోసం సమకూర్చుకున్నామని చెప్పారు. పొలిటికల్ సఫరర్స్ భూమిని నిబంధనలకు విరుద్దంగా తీసుకున్నామని చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. స్వాతంత్ర సమరయోధులు, పదవీ విరమణ చేసిన సైనిక అధికారులు, పొలిటికల్ సఫరర్లకు కేటాయించిన భూముల రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం నిషేధించి 22ఏలో పెట్టినట్లు తెలిపారు. 2016లో వీటిని 22ఏ సంబంధిత నిషేధిత జాబితా నుంచి నిబంధనల మేరకు తొలగిస్తూ అప్పటి ప్రభుత్వమే గజిట్ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేసినట్లు తెలిపారు. ఈ ఉత్తర్వులు వచ్చేనాటికి బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రి పదవిలో లేడని, ప్రతిపక్షంలో ఉన్నాడని గుర్తు చేశారు. తాము లే అవుట్ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి తమకు అనుమతులు ఇచ్చారని చెప్పారు. ఒక్క ఇంచి కూడా అటవీ భూమిని ఆక్రమించాల్సిన అవసరం తమకు లేదన్నారు. ఒంగోలులో తాము ఇటీవల నిర్మిస్తున్న లే అవుట్‌లో కూడా సరైన అనుమతులు తీసుకోకుండా పనులు చేస్తున్నామని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యాపారాన్ని దెబ్బతీసే కుట్రలో భాగంగానే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. వాస్తవాలను పక్కన పెట్టి ఏదోరూపంలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఇమేజ్‌ను దెబ్బతీయాలని చేస్తున్న తప్పుడు ఆరోపణలను తాము ఖండిస్తున్నామని చెప్పారు. తమను మానసిక వేదనకు గురిచేస్తూ, తప్పుడు ఆరోపణలు చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్‌రెడ్డి

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న శిద్దా సుధీర్‌కుమార్

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం సెంటర్‌లో వెలుగు సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిమ్మరసం చలివేంద్రాన్ని యువ పారిశ్రామికవేత్త, చాంబర్ ఆఫ్ కామర్స్ డైరక్టర్ శిద్దా సుధీర్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధీర్‌కుమార్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు, బాటసారులు,ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన వెలుగు సుబ్బారావు సుధీర్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఎ. గిరిబాబు, మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి,గ్రానైట్ బయ్యర్ పాలగుమ్మి రామ చంద్రమూర్తి, మండవ ట్రాన్స్‌పోర్టు అధినేతలు మండవ శ్రీనివాసరావు,మండవ గోపి,యువ పారిశ్రామికేవేత్తలు శిద్దా శ్రీనివాసరావు, బొమ్మిశెట్టి కిరణ్,గ్రంధి శ్రీహరి,నూకల సురేంద్ర,చల్లగండ్ల హనుమంతరావు, ఎం. బుల్లెబ్బాయి, కిలారి శ్రీను,విజయ్, కాట్రగడ్డ రమణయ్య, వాసవీ గ్రానైట్ మేనేజర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మత్స్య రంగ మౌలికసదుపాయాల అభివృద్ధిపై ఎంపీ మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఫిషరీస్ అండ్ ఆక్వా కల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్/మత్స్యసంపద మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర మత్స్య పశు సంరక్షణ, పాడి పరిశ్రమ శాఖ మంత్రి పర్శోత్తం రూపాల సమాధానమిస్తూ 2018-19 నుంచి మత్స్య సంపద, జల వ్యవసాయం మౌలికసదుపాయాల అభివద్ధి నిధి కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో రూ.7,522 కోట్ల నిధితో కేంద్ర మత్స్య శాఖ అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా విషయాలకు కూడా అర్హత కలిగిన సంస్థలతోపాటు రాష్ట్రాలకు, రాష్ట్ర సంస్థలకు 12 సంవత్సరాల కాల పరిమితితో రాయితీతో కూడిన నిధులు ఏడాదికి 3 శాతం వడ్డీ రాయితీతో అందిస్తుందన్నారు. సమ్మతించిన రుణ సంస్థలు కూడా ఏడాదికి 5 శాతం పైబడి వడ్డీతో నిధులు ఇస్తాయని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం. కార్యక్రమ అమలు సంస్థలు రూ.1,313.32 కోట్లు ఖర్చుతో ప్రతిపాదించిన 8 ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. మిగతా రాష్ట్రాలన్నిటికి కలిపి రూ. 4,275.31 కోట్లతో 113 ప్రాజెక్టులు ఆమోదించబడ్డాయని తెలిపారు. ఆంధ్రపదేశ్‌లో కాకినాడ జిల్లాలో ఉప్పాడ వద్ద, బాపట్ల జిల్లాలో ఓడరేవు, నిజాంపట్నం , కష్ణా జిల్లాలో మచిలీపట్నం వద్ద మొత్తం 4 ఫిషింగ్ హార్బర్లు నిర్మాణానికి రూ.1,291.40 కోట్లతో వచ్చిన ప్రతి పాదనలకు కేంద్రం ఆమోదం తెలిపినట్లు కేంద్ర మంత్రి తెలియజేశారు.

కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

మద్దిపాడు : కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక విద్యా వనరుల కేంద్రం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ ఫిబ్రవరి, మార్చి నెలకు సంబంధించిన జీతాలు వెంటనే చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర రక్ష పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్లు శ్రీదేవి, కల్యాణి, లక్ష్మి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- గిద్దలూరు

మహిళల ఆర్థికాభివృద్ధి కోసం సిఎం జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో వైఎస్ఆర్ ఆసరా ముడో విడత చెక్కులు డ్వాక్రా మహిళలు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం డ్వాక్రా మహిళలకు ఆసరాగా నిలుస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక తోడ్పాటు కోసం జగనన్న అండగా ఉన్నారన్నారు. అనంతరం డ్వాక్రా మహిళలు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబును సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **కనిగిరి :** మహిళా సాధికారిత కోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి కావలి నియోజక వర్గ పరిశీలకులు కదిరి బాబూరావు తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో డ్వాక్రా మహిళలకు 3 విడత ఆసరా చెక్కులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ఎన్నికల హామీ అమలులో భాగంగా డ్వాక్రా మహిళలకు ఆసరా మూడవ విడత చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు, వివిధ శాఖల అధికారులు,

మాట్లాడుతున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

ప్రజాప్రతినిధిలు పాల్గొన్నారు. **కొండపి :** రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ సమక్షేమ పథకం అందిస్తున్నట్లు వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ కొండపి, పొన్నలూరు,మర్రిపూడి మండలాలకు చెందిన 2,383 డ్వాక్రా గ్రూపుల్లోని 23, 603 మంది మహిళలకు రూ.19.90 కోట్లు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, వైఎస్ ఎంపిపి ఆర్.కోటరాజు, ఎపిఎంలు, డ్వాక్రా మ్రహిళలు పాల్గొన్నారు**పామూరు :** రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే బుర్రా

ఆసరా చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

మధుసూధన్‌యాదవ్ తెలిపారు. మండలపరిధిలోని వగ్గంపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే బుర్రా మధుసూధన్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం పట్టణంలో అనీల్ గార్డెన్స్ కల్యాణ మండలంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కులు డ్వాక్రా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల కోసం వైసిపి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గంగసాని లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, జడ్‌పిటిసి చప్పిడి సుబ్బయ్య, నాయకులు గట్లా భాస్కరరెడ్డి, పువ్వాడి రాంబాబు, యాదాల వెంకటసాయి, గంగసాని హుస్సేన్‌రెడ్డి, వైస్‌ఎంపిపి షేక్ రషీద్ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 52ను రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జీవో నెంబర్ 52ను రద్దు చెయాలి అని డిమాండ్ చేస్తూ లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ బొమ్మ సెంటర్‌లో మానవహారం చేపట్టారు. అనంతరం తహశీల్దారు రవీంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశికుంట తాండా సర్పంచి మంత్రు నాయక్ మాట్లాడుతూ బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చడమంటే గిరిజనుల గొంతు కోయడమేనని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న బోయలను 32 లక్షల జనాభా ఉన్న గిరిజన జాబితాలో చేర్చడం ఎమిటని ఆయన ప్రశ్నించారు. గిరిజన సంస్కతి, సంప్రదాయాలు లేని, అన్ని విధాలా అభివద్ధి చెందిన బోయలను ఎస్‌టి జాబితాలో ఎలా చేర్చుతారని ఆయన ప్రశ్నించారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఇప్పటికైనా ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం సర్పంచి రామావత్ అరుణాబాయి, నరజాముల సర్పంచి బాలు నాయక్, నాయకులు బద్దు నాయక్, బాలు నాయక్, సేవ్యా నాయక్, గోపాల్ నాయక్, మంత్రు నాయక్, లక్ష్మా నాయక్, రాములు నాయక్, హరిబాబు నాయక్, నల్లమల చెంచు గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెవుల అంజయ్య పాల్గొన్నారు.

మంత్రి సురేష్‌కు ఆహ్వానపత్రిక అందజేస్తున్న కేశవరావు

చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలకు మంత్రి సురేష్‌కు ఆహ్వానం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 5 నుంచి అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొనాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ పెనుగొండ కేశవరావు, ధర్మకర్తలు, కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి మంగళ వారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

టిడిపి కార్యకర్తలు

సైనికుల్లా పనిచేయాలి : ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్య కర్తకు తగిన గుర్తింపు ఉంటుందని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలి పారు. టిడిపి మండల స్థాయి నాయ కులతో విస్తృత స్థాయి సమావేశం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాల న్నారు. వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలన తీరు గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ఈ సమావే శంలో టిడిపి మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, ముచ్చుమారి చెంచిరెడ్డి, బి. పుల్లారెడ్డి పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ భీమానాయక్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-మార్కాపురం

ఇటీవల కాలంలో విద్యార్థులు, కొందరు యువకులు ద్విచక్ర వాహనాలను అతి వేగంగా నడుపుతున్నారని, ఒకే వాహనంపై ముగ్గురు వెళుతున్నారని. ఇది మంచి పద్ధతి కాదని మార్కాపురం సిఐ ఎం.భీమానాయక్ హెచ్చరించారు. అతి వేగం, ముగ్గురు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను మంగళవారం అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహన చోదకుల వద్ద వాహనాలకు రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాల న్నారు. ఏ ఒక్కటి తగ్గినా... నిబంధ నలు పాటించకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక నుంచి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినంగా ఉంటాయన్నారు. ప్రమాదాల నివారణకు వాహన చోదకులు సహకరిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శశికుమార్ పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న నాయకులు

గుజ్జుల సరళాదేవికి నివాళి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మహిళా ఉద్యమ నేత గుజ్జుల సరళాదేవి సేవలు మరువలేనివని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాసులు తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో గుజ్జుల సరళాదేవి 25వ వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సరళాదేవి కేంద్ర, రాష్ట్ర వామపక్ష రాజకీయాల్లో ప్రధాన పాత్ర పోషించారన్నారు. గుంటూరు జిల్లా గురజాల బిడ్డగా ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంత కోడలిగా ఆమె చిరకాలం గుర్తుండేలా మహిళా ఉద్యమాల్లో పనిచేశారన్నారు. అయ్యగాని పల్లి భూ పోరాటాల్లో కీలకపాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెన్నయ్య, కష్ణ గౌడ్, బాణాలు రామయ్య, నక్కా తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి : ఎంపిడిఓ

ప్రజాశక్తి-దర్శి

గ్రామాల అభివృద్ధికి సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలని ఎంపిడిఓ కె. కుసుమ కుమారి తెలిపారు. సచివాలయ ఉద్యోగులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసేందుకు సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో గ్రామాల్లో నీటిఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ గుత్తా శోభన్‌బాబు, ఎఇలు మధుసూధనరావు, షకీర్‌బాషా, జాన్సన్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

విరాళం అందస్తున్న దాతలు

గేటు నిర్మాణానికి విరాళం అందజేత

దొనకొండ : దొనకొండ జడ్‌పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రీడా ప్రాంగణానికి గేటు నిర్మాణం కోసం రాచపూడి ప్రసాదరావు, లక్ష్మీరుక్మిణి దంపతులు లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రామాంజనేయులుకు మంగళవారం నగదును అందజేశారు. 1972-73 విద్యాసంవత్సరంలో పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ప్రసాదరావు హైదరాబాద్‌లో ఆడిటర్‌గా పని చేస్తున్నాడు.

పశువైద్యశాలలో తనిఖీ

సంతనూతలపాడు రూరల్ : సంతనూతలపాడులోని పశు వైద్యశాలను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె బేబీ రాణి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 1 నుంచి జులై 31 వరకూ గేదెలు, ఆవులకు ఉచితంగా ఎద ఇంజెక్షన్ వేయనున్నటు తెలిపారు. ఈ ఇంజెక్షన్లు పశువైద్యశాలలు, రైతు భరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గుమ్మళంపాడులో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈనెల 24లోపు అన్ని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ బి. ప్రతాపరెడ్డి,పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి 'ఆసరా': కరణం

ప్రజాశక్తి-వేటపాలెం

మహిళల ఆర్థికాభివృద్ధికి ఆసరా పథకం తోడ్పడుతుందని ఎమ్మెల్యే కరణం బలరాం అన్నారు. మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ ప్రాంగాణంలో డిఆర్‌డిఎ వెలుగు కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బలరాం, ఎమ్మెల్సీ పోతుల సునీత, యువ నాయకుడు వెంకటేష్‌బాబు ముఖ్య నాయకులుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ వరుసగా మూడోసారి ఆసరా కింద చెక్కులు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. మహిళల పట్ల ముఖ్యమంత్రి జగన్‌కు ప్రత్యేక శ్రద్ధ, అభిమానం ఉన్నాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్నాయన్నారు. ఈ పథకాలతో పేదప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. వేటపాలెం మండలంలో ఉన్న 1,313 పొదుపు గ్రూపులకు రూ.8,35,36,808 కోట్ల ఆసరా చెక్కును యానిమేటర్లు, గ్రూపు లీడర్లకు అందించారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుపేదల పక్షపాతి అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు తెలపాలని నొక్కి చెప్పారు. వెంకటేష్‌బాబు మాట్లాడుతూ సిఎం జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకొంటే సమాజంలో అసమానతలు తగ్గిపోతాయన్నారు. ముందుగా ప్రాంగణం వద్దకు చేరుకొన్న వెంకటేష్‌బాబుకు వైసిపి కార్యకర్తలు టపాసులు కాల్చి పెద్దఎత్తున పూలతో స్వాగతం పలికారు. వెంకటేష్‌బాబు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణ పక్వాడాను, వెలుగు డ్వాక్రా మహిళల స్టాల్స్‌ను పరిశీలించారు. సభ ప్రాంగణానికి వచ్చిన మహిళల మధ్య నుంచి అందరికీ పలకరిస్తూ ఇష్టాగోష్టిగా మాట్లాడారు. అక్కడ నుంచి నేరుగా స్టేజిపైకి ఎక్కి ఇక్కడ ఫ్యాన్లు పెట్టారు. మా సోదరీమణులకు ఫ్యాన్లు పెట్టకపోవడం వలన తీవ్ర ఉక్కపోతకు గురవుతున్నారని, అందుకు ముందుగా క్షమించాలని అన్నారు. ఏపిఎం బూదాటి శ్రీనివాసరావు స్టేజ్ మీదకు ఆహ్వానించే క్రమంలో తహశీల్దారు మహేశ్వరిని మల్లేశ్వరిగా పలికారు. జగనన్న బడుగు వికాసం కింద ముగ్గురికి నూతన ఆటోలను పంపిణీ చేశారు. లబ్ధిదారులకు ఎమ్మెల్యే బలరాం ఆటో తాళం చెవులను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజదెబోరా, ఎంపిడిఒ ఎంవిఎస్ శర్మ, ఐసిడిఎస్ ఇన్‌ఛార్జి పిడి కె ఉమ, ఏసిడిపిఒ సుచిత్ర, నాయకులు సర్పంచ్ కె రమణ, పల్లపోలు శ్రీను, జైసన్‌బాబు, పులి శ్రీను, అందే కృష్ణ పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం, కరణం వెంకటేష్

వైఎస్ఆర్ ఆసరా సంబరాల్లో పాల్గొన్న మోపిదేవి, మహిళలు

సంక్షేమ పథకాలతో.. మహిళల అభివృద్ధి: మోపిదేవి

ప్రజాశక్తి-రేపల్లె

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పేర్కొన్నారు. రేపల్లె పట్టణంలో గల రామకోటి నగర్‌లో రాము మందిర కళ్యాణ మండపం ఆవరణలో వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డ్వాక్రా గ్రూపు సభ్యులకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పి మాట తప్పడంతో మహిళలందరూ రుణాలు చెల్లించకపోవడంతో చాలా గ్రూపులు మూతపడ్డాయని అన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి తన పాదయాత్రలో డ్వాక్రా గ్రూపు మహిళలకు అధికారంలోకి వచ్చిన తరువాత విడతల వారీగా రుణమాఫీ సాయం చెల్లిస్తున్నట్లు జరుగుతుందని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారం చేపట్టిన తర్వాత మూడో విడత నగదును డ్వాక్రా గ్రూపుల సభ్యుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివక్షకు తావు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందించనున్నట్లు తెలిపారు. మహిళలకు అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత పథకాలతో లబ్ధి చేకూరిందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని పేర్కొన్నారు. అనంతరం డ్వాక్రా అక్కచెల్లమ్మలు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్తా, వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం: బాచిన

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆర్థికంగా ఎదగాలని జగనన్న ప్రభుత్వం మహిళలకు ఎంతో కృషి చేస్తుందని శాప్ నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. పొదుపు సంఘాల మహిళలతో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం బల్లికురవ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్లో పొదుపు సంఘాల ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మొత్తం 3 విడతలకు 24 కోట్ల 46 లక్షల 8వేల6 వందల రూపాయలు వచ్చాయని తెలిపారు. కొప్పెరపాడు శ్రీ రాధాకృష్ణ కోలాట భజన మడలివారి ప్రదర్శన ఆకట్టుకుంది. వైఎస్సార్ ఆసరా కార్యక్రమానికి భారీగా 4000 మంది మహిళలు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ కృష్ణ, వైఎస్సార్ క్రాంతి పథం ఏపిఎం బాచిన సురేంద్రబాబు, వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ మరియు బాపట్ల జిల్లా వ్యవసాయ సంఘం అధ్యక్షుడు వైసిపి కన్వీనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ శ్రీను వలి, మండల ఉపాధ్యక్షుడు ఇప్పల సుబ్బారెడ్డి, ఎంఈఓ వీరరాఘవయ్య, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కృష్ణ చైతన్య

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-సంతమాగులూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డ్వామా పీడీ వై శంకర్ నాయక్ తెలిపారు. మంగళవారం ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో 2021 సంవత్సరం నుంచి 2022 మార్చి నెలాఖరు వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలో గుర్తించిన అంశాలపై ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ, కొత్తగా ఫేక్ హాజరుకు చెక్ పడేలా చర్యలు చేపట్టామన్నారు. గతంలో ఉపాధి హామీ కూలీల హాజరు మస్టర్లలో నమోదు చేసే వారన్నారు. దీనివల్ల ఒకరికి బదులు మరొకరు పనికి హాజరు కావడం, ఒకరే రెండుసార్లు సంతకాలు చేయడం వల్ల ఫేక్ హాజరుతో ప్రభుత్వ సొమ్ముకు గండి పడుతుందన్నారు. దీనిని అరికట్టడానికి ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేసి సియుజి సిమ్ కార్డులను అందజేస్తామన్నారు. అంతేగాక రోజుకి రెండుసార్లు ఫొటోలు అప్లోడ్ చేసి ఉపాధి హామీ కూలీల హాజరును పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఉపాధి హామీ నిధులతో, రోడ్లకు ఇరువైపులా ఏర్పాటు చేసిన మొక్కలు 50 శాతం చనిపోయాయన్నారు. ఉపాధి హామీ పనులను ఆయా గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ప్రత్యక్షంగా పర్యవేక్షించాలన్నారు. 13 కోట్ల రూపాయల ఖర్చుకు గాను, సిబ్బంది వేతనాలకు రూ.8 కోట్ల 48 లక్షలు, మెటీరియల్‌కు రూ.4 కోట్ల 56 లక్షలు చెల్లించామన్నారు. 20 గ్రామ పంచాయతీలలో రూ.4 లక్షల 36 వేలు పని దినాలు కల్పించామన్నారు. సామాజిక తనిఖీ ప్రజావేదికలో మామిళ్లపల్లి గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పనులకు రానివారికి మస్టర్లు వేయడంతో అతని నుంచి 6 వేల రూపాయలు రికవరీకి సిఫార్సు చేశామన్నారు. అలాగే సిమెంట్ అవకతవకలు సంబంధించి పంచాయతీరాజ్ ఏఈకి షోకాజ్ నోటీస్ జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డివిఓ శోభన్‌బాబు, ఏపీడిఎస్ రాజేష్, ఎంపీడీవో ఎం సాంబశివరావు, ఏపీవో బాలకృష్ణ నాయక్, జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, ఎస్ఆర్ పి చిన్నబ్బాయి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గురుయాదవ్, పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

ఈర్ల గంగమ్మ తిరునాళ్లకు భారీ ఏర్పాట్లు

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

ఈర్ల గంగమ్మ వార్షిక తిరునాళ్ల ఈ నెల 6వ తేదీన నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ ప్రజలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఈర్లకొండ వద్ద వెలసిన ఈర్ల గంగమ్మకు ప్రతి ఏటా చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున నక్కబొక్కలపాడు గ్రామంతో పాటు బల్లికురవ, గుంటుపల్లి, కొత్తపాలెం, చెన్నుపల్లి, కొండాయపాలెం, పాత మల్లయ పాలెం, కొత్త మల్లాయపాలెం గ్రామాలలోని భక్తులు ఈర్లకొండ వద్ద గ్రానైట్ వ్యాపారస్తులు ఘనంగా నిర్వహిస్తారు. ప్రతి ఆదివారం రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చి అమ్మవారిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకుంటూ ఉంటారు. నక్కబొక్కలపాడు గ్రామస్తులు ఆలయాన్ని పర్యవేక్షిస్తూ ఆలయ అభివృద్ధికి కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుంటారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 10 విద్యుత్ ప్రభలు, మొక్కుబడి ప్రభలు, పాట కచేరీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. నక్కబొక్కలపాడు, బల్లికురవ, మల్లాయపాలెం, గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు పోటాపోటీగా విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయనున్నారు. వర్షాలు పడ్డప్పుడు దేవాలయానికి వెళ్లాలంటే భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల నక్కబొక్కలపాడు గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల బుల్లిరామయ్య 20 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో ఆర్‌అండ్‌బి రహదారి నుంచి దేవాలయం వరకు సుమారు 450 మీటర్ల మేర సిమెంట్ రోడ్డు నిర్మించడంతో పలు గ్రామాల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం నక్కబొక్కలపాడు గ్రామానికి చెందినవారు వీర్ల గంగమ్మ గుడి వద్ద సంవత్సరం పాటు పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వహించిన బహిరంగ వేలంలో చల్లగుండ్ల శ్రీనివాసరావు ఐదు లక్షల ఒక వెయ్యికి పాట పాడి కైవసం చేసుకున్నాడు. 6వ తేదీ ఈర్ల గంగమ్మ తిరుణాల పురస్కరించుకొని సోమవారం మార్టూరు సిఐ ఫిరోజ్ ఈర్ల గంగమ్మ గుడి వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభలు ఏర్పాటు చేసే స్థలాలను ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఉండేందుకు వాహనాల ఏర్పాటుకు పార్కింగ్ తదితర వివరాలను ఎస్ఐ వేమనను అడిగి తెలుసుకున్నారు.

ఈర్ల గంగమ్మ తల్లి దేవాలయం

ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన కరణం

ప్రజాశక్తి-వేటపాలెం

రోగులకు అందించే మందులను కలగూరగంపలాగా ఉంచటాన్ని చూసి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సరిగా ఉంచుకోవాలని వైద్యసిబ్బందికి సూచించారు. మందులు అన్ని పంపిణీ చేయాల్సినవా లేక గడువు తీరిన మందులా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రమపద్ధతిలో పెట్టుకోవాలి కదా అని ప్రశ్నించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆ కార్యక్రమం అనంతరం తిరుగు ప్రయాణంలో ఎమ్మెల్యే కరణం బలరాం వెళ్లేటప్పుడు ఆకస్మికంగా స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పటల్ ప్రాంగణాన్ని, గదులను కలియతిరిగారు. త్వరలో రూ.కోటి 75 లక్షలతో నిర్మించిన నూతన భవనాన్ని ప్రారంభించటానికి తేదీ ఖరారు చేస్తానన్నారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు గ్రూపులుగా ఎమ్మెల్యే బలరాంతో ఫోటోలు దిగి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, సర్పంచ్ రమణ, పిఎసిఎస్ ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, డాక్టర్ మేడా ప్రభాకర్‌రావు, ఎంపిహెచ్ఈఓ చింతా శేషుబాబు పాల్గొన్నారు.

మందుల నిల్వలను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే బలరాం

వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-అద్దంకి

ఈ నెల 14వ తేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలే అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయిలో కళాశాల, హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలు అద్దంకి పట్టణంలోని ప్రకాశం బాయ్స్ హైస్కూల్‌లో జరిగాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అంకం కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు జాతీయ నాయకులపట్ల వారి జీవిత చరిత్ర పట్ల ఆసక్తి కలిగించడం కోసం పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య పోటీ పరీక్షను ప్రారంభించి విద్యార్థులకు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికి బహుమతులు అందిచడం సంతోష కరం అన్నారు. పోటీలో దాదాపు 300 విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వీరందరికి ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగే వేడుకలలో బహుమతులు అందించనున్నారు. శాంసన్, గంగాధర్, పూర్ణ న్యాయ నిర్ణీతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో బిల్లా అంకమ్మరావు, రాజశేఖర్, సోనీ,నాగయ్య, వికాస్, కొంగల శ్రీనివాసరావు, రామారావు, బాబురావు, వీరాంజనేయులు, హరికృష్ణ, శ్రీను, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కి అధికారుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించి.. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాంపు కార్యాలయంలో సిబ్బంది ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల నుంచి కలెక్టర్ ఆశీర్వాదం పొందారు. జిల్లా యంత్రాంగానికి దిశా నిర్దేశం చేస్తూ నడిపిస్తున్న తీరును వారు కొనియాడారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో పలువురు జిల్లా అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాస రావు, ఎపి ఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.రవీంద్ర బాబు, జిల్లా ఉద్యాన శాఖాధికారి యుగంధర్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ ఎం.భగవాన్ నాయక్, ఎస్‌సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సోషల్ వెల్ఫేర్ డిడి ఎం.లక్ష్మానాయక్, పిడిసిసి బ్యాంకు సిఇఒ కుంభా రాఘవయ్య, ఒంగోలు ఎంపి మాగుంట పిఏ రామకృష్ణ, వమ్మి భద్రిరెడ్డి ఉన్నారు.

ఆశీర్వదించిన తల్లిదండ్రులు

శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ అభిషిక్త్‌కిషోర్

కేక్ కట్ చేస్తున్న కలెక్టర్, ఎస్‌పి, జేసీ

బాపట్ల జిల్లా అభివృద్ధిలో ముందున్నాం..

కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా అభివృద్ధిలో ముందున్నామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వెల్లడించారు. మంగళవారం జిల్లా అవతరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గడిచిన సంవత్సర కాలంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లా ఏర్పాటు తరువాత అన్ని శాఖల సమన్వయంతో జిల్లాను ప్రగతి పథంలో నడిపించామన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో అధికారులు, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించామన్నారు. జిల్లాలో అధికారుల కృషి వల్ల అభివృద్ధి సాధ్యమైందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఇదే స్ఫూర్తితో అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులకు, ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.డి.సి పథకం కింద ఎడుగురు విభిన్న ప్రతిభావంతులకు రూ.ఐదు లక్షల వంతున చెక్కులను కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్‌పి వకుల్‌జిందాల్ పంపిణీ చేశారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీవిజ్యోతి, సిపిఒ భరత్ కుమార్, డి.ఎస్.ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్‌పికి మొక్క అందజేస్తున్న సిఐ రాంబాబు

ఎస్‌పిని కలిసిన తాలూకా సిఐ రాంబాబు

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

సాధారణ బదిలీలలో భాగంగా సీఐ ఆర్.రాంబాబు ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌కి బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ లో రిపోర్ట్ చేసిన అనంతరం మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మలికగర్గ్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

తార్పాలిన్ పట్టలు అందజేత

ప్రజాశక్తి-రేపల్లె

రైతులకు సహాయ సహకారాలు అందించటానికి ముందుకు రావాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో భారతీయ వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో తుమ్మల గ్రామానికి చెందిన షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల రైతులకు తార్పాలిన్ పట్టాలు, మందు చల్లే యంత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంటలకు గతంలో గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోయే వారని, కానీ జగనన్న ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా వారు విత్తనాలు చల్లిన నాటి నుంచి పంట చేతికి వచ్చే వరకు కూడా అధికారులు రైతులకు సూచనలు, సలహాలు అందించడం, అందుబాటులో ఉండటం భారతదేశంలోనే మొదటిసారి అని ఆయన తెలిపారు.. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తూనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్తా, గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమాటా బాలాజీ, రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్ డైరెక్టర్ చిత్రాల ఒబేద్,రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ డైరెక్టర్ అబ్దుల్ ఖుద్దస్, భారతీయ వరి పరిశోధన సంస్థ పరిపాలన అధికారి (అసిస్టెంట్) కోట జస్వంత్ నాయుడు నాయకులు శ్రీనివాసరామ పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాలో

పోలీస్ శాఖను బలోపేతం చేశాం..

ఎస్పీ వకుల్ జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సహాయసహకారాలతో నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో పోలీస్ శాఖను మరింత బలోపేతం చేశామని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. బాపట్ల పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాపట్ల జిల్లా ఏర్పడి విజయవంతంగా సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, డిపిఒలోని అధికారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథులుగా ప్రకాశం జిల్లా ఎస్పీ మలికగర్గ్, ట్రైనింగ్ ఐపీఎస్ అనిత సూరన పాల్గొన్నారు. ప్రకాశం ఎస్‌పి మలికగర్గ్ మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఏర్పడిన తర్వాత పోలీస్ శాఖపరంగా అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందని, పోలీస్ అధికారులు అందరూ సమన్వయంతో స్మార్ట్ వర్క్ చేయటం వల్ల వాటి ఫలాలను ప్రస్తుతం మనం చూడగలుగుతున్నామని పేర్కొన్నారు. అధికారుల సేవలు ఎనలేనివని తెలిపారు. జిల్లా ఏర్పడిన తర్వాత కమ్యూనిటీ పోలీసింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం వంటివి అనేకంగా చేపడుతూ.. ప్రజల్లో నేరాల పట్ల చైతన్యం కల్పించారని తెలిపారు. ప్రస్తుతం బాపట్ల జిల్లా పోలీస్ శాఖను చూస్తుంటే ఇది కొత్తగా ఏర్పడిందిలాగా కాకుండా ఎన్నో సంవత్సరాల చరిత్ర ఉన్న జిల్లాలాగా ఉందని, పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా నుండి కూడా కావాల్సిన సహాయ సహకారాలు అందించామని, ఇకపై కూడా కావాల్సిన అవసరాలన్నీ తీర్చడానికి వెనకాడబోమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, జిల్లాలోని అందరు డిఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రకాశం ఎస్‌పి మల్లికగర్గ్‌కు మెమెంటో అందజేస్తున్న బాపట్ల ఎస్‌పి వకుల్‌జిందాల్

వైపాలెంలో దంచికొట్టిన వర్షం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం సాయంత్రం రెండు గంటల పాటు భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులు, భారీ గాలులతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడి మబ్బులు కమ్ముకున్నాయి. భారీ వర్షం కురిసింది. రైతులు పొలాల్లో కోసిన రెండో కాపు మిరప కాయలు కల్లాల్లో ఆరబెట్టుకున్నారు. అయితే అనుకోకుండా కురిసిన అకాల వర్షంతో చాలా మంది రైతుల మిరపకాయలు కల్లాల్లోనే తడిసిపోయినట్లు రైతులు వాపోతున్నారు. రహదారులన్నీ వరద నీటితో నిండాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. పొలాల్లో విద్యుత్ స్తంభాలు పడిపోయాయి. అక్కడక్కడ చెట్లు విరిగాయి. కరెంటు తీగలు తెగిపడ్డాయి.

వైపాలెంలో కురుస్తున్న వర్షం

విద్యుత్ ప్రసారం నిలిచిపోయింది. భారీగానే నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోతున్నారు. కాగా మండలంలో ముందస్తు అదునుగా సాగు చేసిన 800 ఎకరాల్లోని పత్తి పంటకు ఈ వర్షం మంచిదంటున్నారు. అలాగే ఉద్యాన తోటలకు సైతం ఊపిరి పోసిందని రైతులు చెబుతున్నారు. ఏదిఏమైనా మిరప రైతులు తీవ్రంగా నష్టపోయారు.

'క్రికెట్'లో చీరాల జట్టు విజయం

ప్రజాశక్తి-చీరాల

స్నేహభావంతో ఉద్యోగులు కష్టపడితేనే సంస్థలు అభివృద్ధి చెందుతాయని, ఆ దిశగా తమ ఉద్యోగులు ఎంతో శ్రమించి సంస్థ అభివృద్ధికి దోహదపడ్డారని శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ చీరాల బ్రాంచ్ మేనేజర్ హేమంత్ కుమార్ అన్నారు. ఆర్థిక సంవత్సరం మార్చి నెలతో ముగిసిన సందర్భంగా పేరుగాంచిన శ్రీరాం ఫైనాన్స్ కంపెనీ కూడా తమ లెక్కలు ముగించిన నేపథ్యంలో తమ సంస్థ ఉద్యోగులను ఉత్తేజపరిచేందుకు క్రికెట్ పోటీలను చీరాల ప్రాంతంలో నిర్వహించారు. పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా అద్దంకి, చీరాల, ఇంకొల్లు, ఒంగోలు, సింగరాయకొండ బ్రాంచ్‌ల సిబ్బంది పాల్గొన్నారు. చీరాల బ్రాంచ్ సిబ్బంది విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో డి.ఎం హరిప్రసాద్, చీరాల మేనేజర్ హేమంత్ కుమార్, అద్దంకి మేనేజర్ శ్రీకాంత్, ఒంగోలు మేనేజర్లు వెంకటేశ్వర్లు, అహమ్మద్ బబాషా పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయండి

అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జగనన్న ఇళ్ల నిర్మాణాలను రోజువారీ లక్ష్యాలు ఏర్పాటుచేసుకుని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఎ.ఎస్.దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి అభివృద్ధి కార్యక్రమాలపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అవసరమైన చోట.. స్వయం సహాయక సంఘాలలోని లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఈ రుణాలను పొందిన లబ్ధిదారులు నిర్మాణాలు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రుణాలు పొందిన లబ్ధిదారుల వివరాలను ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ప్రతి రోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

సేకరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. చూడచక్కని పరిశుభ్ర గ్రామాలుగా ఎంపికైన ప్రాంతాలలో అపరిశుభ్రతను గుర్తిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. స్పందన అర్జీలను క్షేత్రస్థాయి సిబ్బంది పరిష్కరిస్తున్న తీరును మండల స్థాయి అధికారులు రోజూ సమీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సచివాలయాల ద్వారా సకాలంలో సేవలు అందించాలని, బాల్య వివాహాలు జరగకుండా మహిళా పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు. జలజీవన్ మిషన్, పాఠశాలల్లో రెండో విడత నాడు-నేడు పనులను వేగంగా పూర్తి చేసేలా మరింత శ్రద్ధ పెట్టాలని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారం అందిస్తూ వారి ఎదుగుదలను గమనిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పేరయ్య, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి, సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ ఉషారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గ్లోరియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.